**1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో ద్వితీయ బహుమతి రూ. 1,000 పొందిన రచన**

అంతా ఆతృతగా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు స్పందన చేతులు వంక.

బరువుగా గడిచిన రెండు నిముషాల తర్వాత ఆమె కుడిచెయ్యి నెమ్మదిగా కదిలి, అంతవరకూ నిశ్చలంగా ఓ మూల ఉన్న ఏనుగుని, అప్పటికే క్రిందకు దిగి స్వైరవిహారం చేస్తున్న ఇంకో ఏనుగు మీదుగా జరిపింది....

డబుల్ రూక్ ఎటాక్! చదరంగంలో అత్యంత కీలకమైన మూవ్ అది. అప్పటి దాకా ప్రత్యర్థిని ఆఫ్టరాల్ ఓ ఇండియన్ అని అంచనా వేసినందుకు తనని తాను తిట్టుకొని, ఇబ్బందిగా కదిలింది హస్కినోవా—చదరంగంలో మకుటంలేని మహారాణి, అంతర్జాతీయ ఛాంపియన్.

ఓ ఇంటర్నేషనల్ కంపెనీ నిర్వహిస్తున్న స్త్రీల చదరంగం పోటీలవి. ప్రపంచ వ్యాప్తంగా పేరుమోసిన దేశాలెన్నో ఆ పోటీలలో పాల్గొనడంతో ఆ పోటీలు విపరీతమైన ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. ఇండియన్ చెస్‌అసోసియేషన్ తరపున ఎన్నికైన నలుగురిలో స్పందనొకత్తే అటువంటి పోటీలకు కొత్త. పోటీలకు ముందుగానే ఇంతకుముందున్న ప్రతిభ ఆధారంగా ఇచ్చే "సీడ్"లలో చివరి పేరు స్పందనదే. అంటే ఆ పోటీ నిర్వాహకుల అంచనాల మేరకు స్పందన గెలవడానికి ఒక్క శాతం అవకాశంకూడా లేదు. అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఫైనల్‌కి చేరుకోవడం ఒక ఎత్తయితే. ప్రపంచంలో తన కెదురులేదని మూడుసార్లు చాటిచెప్పిన రష్యా యువతి హస్కినోవాతో నువ్వా? నేనా? అని ఆడడం ఒక ఎత్తు.

ఎవ్వరూ ఊహించని పరిణామం ఇది.



ఒక సాధారణమైన యువతి- అందునా తెలుగు యువతి ఎక్కిన ఈ శిఖరాన్ని తల ఎత్తి చూసి విస్మయం చెందుతున్నారందరూ. పత్రికా రంగంలో చిన్న కదలిక, తర్వాత విపరీతమైన సంచలనం బయల్దేరింది. ఒలింపిక్స్‌లో దావుదెబ్బ తిని ఉన్న దేశానికి స్పందన ఈ పోటీలలో ఫైనల్స్‌కి చేరుకోవడం కొంత ఊరట కల్గించింది.

ఇక చక్రపాణి సంగతి చెప్పనవసరం లేదు. చిన్న పిల్లాడికంటె ఎక్కువ ఆనంద పడిపోతున్నాడు. తను ఇప్పుడు పేరున్న బిజినెస్‌మాన్ కావచ్చుగానీ స్పందన భర్త అయితే తన స్థాయి ఇప్పటికంటే పదిరెట్లు పెరిగిపోతుంది. స్పందన భవిష్యత్తులో అంతర్జాతీయ ఛాంపియన్ అయి తీరుతుంది. అప్పుడు ఓహ్! ఎన్ని దేశాల నుంచి ఆహ్వానాలు.... ఎన్ని అభినందనలు. స్పందనతో బాటూ తనకి కూడా ...ఈ పోటీలు ముగియగానే స్పందనని అడిగెయ్యాలి పెళ్ళిగురించి. ఎప్పుడు ఆ మాటెత్తినా దాటేస్తోంది. ఈసారి గట్టిగా అడగాలి అనుకుని టి.వి. స్క్రీన్‌వైపు దృష్టి సారించాడు. క్లోజ్ సర్క్యూట్ టి.వి.లో వాళ్ళు వేసే ప్రతి మూవ్ స్పష్టంగా కనబడుతోంది. ఆ రోజు ఆట ఆపివేయడానికి కొద్ది సమయం మాత్రమే ఉంది. ఆటలో చివరగా ఎవరు పావుల్ని కదపాలో వాళ్ళు తమ ఎత్తుని వ్రాసి ఒక కవరులో పెట్టి సీలువేస్తారు. మర్నాడు మళ్ళీ ఆట ప్రారంభ సమయానికి ఆ సీలు విప్పి, అందరి సమక్షంలో ఆ స్లైప్‌ని ప్రత్యర్థికి వినిపిస్తారు. తర్వాత ఆట మామూలుగా కొనసాగుతుంది. అంటే తను వేసే ఎత్తు గురించి ప్రత్యర్థి రాత్రంతా ఆలోచించడానికి సమయం ఉందన్నమాట.

హాస్కీ అయిదు నిముషాలు ఆలోచించి తన శకటుకి అంతవరకూ అడ్డుగా ఉన్న బంటుని ముందుకు తోసింది అంటే స్పందన ఏదో ఒక పావుని కోల్పోబోతోం దన్నమాట. స్పందన తర్వాత ఒక నిముషం మాత్రమే బోర్డువంక పరికించి, పేపర్‌లో తన ఎత్తు వ్రాసి నిర్వాహకులకు ఇచ్చేసింది.

ఇంకేముంది స్పందన ఆటకట్టు అనుకున్న వాళ్ళందరూ అది చూసి షాక్ తిన్నారు. ఎందుకంటే అటువంటి విపత్కర పరిస్థితిలోనే ఆటగాళ్ళు ఎక్కువగా ఆలోచించేది. స్పందన ఒక్క నిముషంలోనే ఎత్తు వ్రాసింది అంటే, అనూహ్యమైనదేదో స్పందన మెదడులో ముందుగానే నిక్షిప్తమై వుందన్నమాట. హాస్కీ, అంత త్వరగా లేచి వెళుతున్న స్పందనని తెల్లబోయి విభ్రాంతితో చూస్తోంది.

* * *

"మార్వలెస్" అన్నాడు చక్రపాణి స్పందనతో బయటకు నడుస్తూ.

"థాంక్స్."

"అబ్బా! అందరినీ విపరీతమైన సస్పెన్స్‌లో పెట్టేసావు కదా!"

స్పందన చిన్నగా నవ్వి ఊరుకుంది.

ఉత్సాహం పట్టలేక ప్రశ్నల పరంపర కురిపించబోతున్న విలేఖర్లని మృదువుగా తిరస్కరించింది.

ఇద్దరూ కారులో ఎక్కికూర్చున్నారు. కానీ చక్రపాణి ఎంత ప్రయత్నించినా అది కదలనని మొరాయించింది.


అప్పుడే అక్కడకు వచ్చిన హాస్కీ ఇది గమనించింది.



స్పందన / డాక్టర్ కర్రి శివాజీ

## శ్రీ శివాజీ

నాపుట్టిన తేదీ14-5-1965. రామారావు. జ్యోతిగార్ల ఏకైక పుత్రరత్నాన్ని. ఇంటర్మీడియట్ వరకూ చదివింది వైజాగ్ లోనే. ప్రస్తుతం తిరుపతిలో కాలేజ్ ఆఫ్



వెటర్నరీ సైన్స్‌లో బి.వి.యస్సీ. నాల్గవ సంవత్సరం చదువుతున్నాను. యర్రంశెట్టి శాయిగారి హాస్యరచనలు. వెటర్నరీ ప్రొఫెషన్ స్నేహితులు ఇష్టం.

సంవత్సరం క్రితం నుంచీ కాగితాలు నలుపుచేస్తున్నాను. 'స్వాతి' వారపత్రికలో రెండు మినీ కథలు అచ్చులో వచ్చాయి.

పిల్ల రచయితలని పెద్దపత్రికలు పట్టించుకోవనే నా అపోహని పటాపంచలుచేస్తూ. ఈ అవకాశం ఇచ్చిన 'ఆంధ్రజ్యోతి' సంపాదక వర్గానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

"స్పందనా! మీకు అభ్యంతరంలేకపోతే నా కారులో రండి. అలా హోటల్‌కి వెళ్ళి మనం మాట్లాడుకునే లోపల మెకానిక్ మీ కారుని రిపేరు చేసి తీసుకువస్తాడు."

సరళమైన ఇంగ్లీషులో ఆహ్వానించింది.

స్పందన కాస్సేపు తటపటాయించింది. చక్రపాణితో కలసి చల్లని వాతావరణాన్ని అనుభవిద్దామని ప్రాణం తహతహలాడసాగింది కానీ ఈ ఆహ్వానాన్ని మన్నించడం కనీస మర్యాద.

కారులోనే చక్రపాణిని తనకి కాబోయే భర్తగా హస్కీకి పరిచయం చేసింది. వెనుక సీటులో వీళ్ళు ముగ్గురూ కాకుండా ముందు సీటులో మరో ముగ్గురు వ్యక్తులు కూర్చున్నారు. అది రష్యన్ ఎంబసీ వాళ్ళ కారు కావడంతో ఇంకో ఇద్దరు కూర్చొనే చోటు కూడా ఉంది.

మాటల్లో ముందు కూర్చున్న ఇద్దరూ తన కోచ్‌లని చెప్పింది హస్కీ. స్పందన చిన్నగా నిట్టూర్చింది. విశ్వనాథం మావయ్య తప్పిస్తే తనకి గురువు ఎవరున్నారు. తండ్రిలేని పిల్ల అని నిర్లక్ష్యం చెయ్యకుండా చదువు చెప్పించాడు. తనకొచ్చిన చదరంగ ప్రావీణ్యాన్నంతా నూరిపోనాడు. చిన్నప్పటి నుంచీ తనకు తెలిసిందొకటే ఆట, చదరంగం! మావయ్యా. తనూ కలసి వీలుదొరికినప్పుడల్లా ఆడేవారు. తన ఈ స్థితికి కారణం కేవలం మావయ్య. ఏమిస్తే తీరుతుంది. ఆ మహానుభావుడి ఋణం. ఇంటికెళ్ళగానే....

కారు చిన్న కుదుపుతో హోటల్ ముందు ఆగడంతో, స్పందన ఆలోచనా ప్రవంతి నుండి బయటపడింది.

స్పందనా. హస్కీ కారుదిగి హోటల్ లోకి నడిచారు. కొంచం వెనుకగా నడుస్తున్న చక్రపాణిని హస్కీ కోచ్‌లు వచ్చి కలుసుకున్నారు.

పాణి ఓ పావుగంట పోయిన తర్వాత స్పందనా. హస్కీ కూర్చున్న టేబుల్ దగ్గరకు వచ్చాడు. అతడి ముఖకవళికలు మారి వున్నాయి. 'ఇంతసేపూ ఎక్కడికెళ్ళావ్?' అనేప్రశ్న స్పందననాలిక చివర వరకూ వచ్చి మళ్ళీ వెనక్కి వెళ్ళిపోయింది. ఇంకో పది నిముషాలు కూర్చోగానే మెకానిక్ పాణి కారు పార్కింగ్ ప్లేస్‌లో పెట్టానని చెప్పడంతో లేచారు ముగ్గురూ.

* * *

కారు ఓ బ్రిడ్జి మీద పోతోంది.

అంతవరకూ ఉన్న టెన్షన్‌ని తగ్గించడానికన్నట్లు చల్లని గాలి మృదువుగా స్పందన చెంపలని స్పృశించసాగింది. ఆమె తన్మయత్వంగా బయటకు చూడసాగింది. ఎప్పుడూ గలగలలాడే పాణి. ఏమీ మాట్లాడక పోవడం. హోటల్ దగ్గరే గమనించింది స్పందన. కానీ ఏమీ ప్రశ్నించలేదు.

"స్పందనా!" పిలిచాడు పాణి.

"ఊ!" తలతిప్పకుండానే బయటకు చూస్తూ సమాధానమిచ్చింది

"నువ్వు వేసిన చివరి ఎత్తు....అదే సీల్డ్ మూవ్ ఏమిటి?"

స్పందన విచిత్రంగా చూసిందతని వైపు.

"ఇప్పుడెందుకులే పాణీ ఆ గొడవ. నన్ను కాస్సేపు రిలాక్స్ అవనీ."

"నాకు చెప్పకూడని రహస్యమా అది."

"ఛ! ఎందుకు పాణీ అలా మాట్లాడుతున్నావు. నీ దగ్గర నాకు రహస్యాలేమున్నాయి?"


అయినా, "ఇప్పుడా ఎత్తుల గురించి ఎందుకు గానిఏదైనా మాట్లాడు."

"ఎందుకంటే... ఆ ఎత్తు విలువ అయిదు లక్షలు కాబట్టి" నెమ్మదిగా అన్నాడు.


చెళ్ళున తగిలాయి స్పందనకి ఆ మాటలు.

"ఏమిటి?....ఏమిటి పాణీ నువ్వంటోంది?" ఆమె కంఠం వణుకుతోంది.

"స్పందనా. హస్కీ మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్ అనే విషయం నువ్వు మర్చిపోతున్నావు. అటువంటి వ్యక్తి ఒక ఊరు పేరు లేని ఇండియన్ చేతిలో ఓడిపోవడం ఎంత అవమానమో ఊహించు. హస్కీ గెలిచి నువ్వు ఓడిపోతే ఫర్వాలేదు గానీ, నువ్వేగెలిస్తే ఈ వార్తా పత్రికలు ఎంత హడావుడి చేస్తాయో నీకు తెలియనిది కాదు. వచ్చే ఏడు జరిగే అంతర్జాతీయ పోటీలలో సైకలాజికల్‌గా హస్కీ



— ఎం. బాలసుబ్రమణ్యం గుంటూరు




జవాబు : 18,446,744,073,709,551,615

దెబ్బ తింటుందేమో అని ఆమె కోచ్‌లు భయపడుతున్నారు. నీ మూలంగా తమ దేశ పరువుని నిలబెట్టే ఆ పోటీలలో ఓడిపోవడానికి ఆ దేశం సిద్ధంగాలేదు. అందుకే నువు పీల్ చేసిన ఆ ఎత్తుకి అంత విలువ కడుతున్నారు. నువ్వు గెల్చినా వచ్చేది లక్ష దాటదు. నీ శ్రేయోభిలాషిగా చెపుతున్నాను. అయిదు లక్షలు ఎంత కష్టపడితే సంపాదించగలవు...."

కారు సర్రున దూసుకుపోతూనేవుంది.

స్పందనకి కాలం స్తంభించినట్టయింది. అంతవరకూ చల్లగా స్పృశించిన గాలి వేడిగా సోకింది.

పాణీ! పాణీ! ఎంత దారుణంగా మాట్లాడుతున్నావు ఆమె మనస్సులోనే గిల గిల లాడింది.

'పాణీ! నువ్వెప్పుడు అర్థం చేసుకుంటావు. కేవలం డబ్బుతో కొనలేనివి ఈ లోకంలో ఇంకా కొన్ని మిగిలే వున్నాయని. ఈ ఎత్తుకి నువ్వు అయిదు లక్షలు ఖరీదు కట్టవచ్చుగానీ క్రీడాకారిణికి డబ్బు కంటే ఆట ప్రాణమని ఎప్పుడు గ్రహిస్తావు?' స్పందన మనసు బాధగా మూలిగింది

"ఏం మాట్లాడవు.... ఇష్టం లేదా?"

"..........."

"స్పందనా! నేను వాళ్ళకి మాటిచ్చాను. నాకంటే నీకు ఆటే ముఖ్యమయితే నీఇష్టం. నేను నిన్ను బలవంతం చెయ్యను"

తర్వాత వాళ్ళిద్దరూ రూంకి చేరుకునే వరకూ ఏమీ మాటాడుకోలేదు.

ఒక గంట గడిచింది. స్పందనలో అనేక ఆలోచనలు పుట్టి రూపాంతరం చెంది. అంతలోనే చెదిరిపోతున్నాయి. తనని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించిన పాణి కంటేనా ఈ ఆట. కీర్తి, ప్రతిష్ట అన్నీ పాణి తర్వాతే. ఈ ఆలోచన రూపాంతరం చెందక స్థిరంగా నిలచిపోయింది.

స్పందన లేచి ఓ కాగితంమీద తన చివరి ఎత్తు వ్రాసి చక్రపాణికి అందించింది.

"బాధపడుతున్నావా?" అందుకుంటూ అడిగాడు.

"ఛ! బాధదేనికి పాణీ. నేను ఏ క్షణం నుండీ నిన్ను ఇష్టపడడం మొదలుపెట్టానో అప్పటినుండీ అన్నీ నువ్వే అనుకున్నాను. ఇదీ అంతే...."

"థాంక్స్ స్పందనా! నా మాటకి గౌరవం ఇచ్చినందుకు."

ఆ కాగితంతో ఉత్సాహంగా బయటకు నడిచాడు.

దాని ఖరీదు.... అయిదు లక్షలు.

ఒక వ్యక్తికి ఇంకో వ్యక్తి మీద ఉన్న అభిమానం ఖరీదు కూడా అంతే.

* * *

మర్నాడు ఆ ఆడిటోరియం అంతా ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. అందరూ స్పందన వెయ్యబోయే "సీల్డ్ మూవ్" గురించే చర్చించుకుంటున్నారు. ఎవ్వరి ఊహకు అది అందడం లేదు. స్పందన నిరాసక్తిగా ఉంది. ఆ ఎత్తు చక్రపాణి ద్వారా హస్కీకి తెలిసిపోయి వుంటుంది. కాబట్టి రాత్రంతా తన కోచ్‌లతో కూర్చొని దానికి అనుగుణంగా వ్యూహాన్ని రూపొందించుకొని వుంటుంది. మహా అయితే ఇంకో నాలుగయిదు స్టెప్పుల తర్వాత తన ఆటకట్టు కావడం తథ్యం.

నిర్వాహకులు సీలు విప్పి. స్పందన ఎత్తు చదివి వినిపించారు. ప్రేక్షకులలో హర్షధ్వానాలు ఒక్కసారిగా మిన్ను ముట్టాయి మామూలు పరిస్థితిలో అయితే ఏ ప్రత్యర్థీ తట్టుకోలేని మూవ్ అది కానీ ఆ ఎత్తు ముందే హస్కీకి తెలుసునవి. రాత్రంతా ఆమె దానికి ప్రతి ఎత్తు ఆలోచించి వుంటుంది. కనుక స్పందన ఓటమి తప్పదు అని నిశ్చయంగా తెలిసిన వ్యక్తులు ఇద్దరే వున్నారు. ఒకరు స్పందన. రెండవ వారు... చక్రపాణి

కానీ స్పందన ఎదురుచూసని పరిణామ మొకటి జరిగిందప్పుడు. హస్కీ బోర్డుని ఒక్కసారి పరికించి తను రిజైన్ చేస్తున్నట్టుగా ప్రకటించింది. అంటే ఆట ముగియకుండానే తన ఓటమిని అంగీకరించడాన్ని రిజైన్ అంటారు.

స్పందన ఆనందానికి అవధులులేకపోయాయి.

తను సాధించింది తక్కువ విజయమేమీ కాదు.

కానీ! ఇలా జరిగిందేమిటి?....

అంటే చక్రపాణి సీలు వేసిన ఎత్తు వాళ్ళకి చెప్పలేదన్నమాట. కేవలం తనని ఏడిపించడానికి ఆడిన నాటక మన్నమాట.

ఇది స్పందనకి గెలుపుకంటే ఎక్కువ హాయి నిచ్చింది.

అర్థంకాని వ్యక్తి ఒక్కడే.... అది చక్రపాణి.

* * *

"మిస్టర్ పాణీ! మనిషి దేనినయినా మోసగించగలడేమోగానీ తనఅంతరాత్మని

# సామాజిక పర్వం సంక్రాంతి

తెలుగువారికి అత్యంతానంద దాయకమైన పండగలలో సంక్రాంతి అగ్రగణ్యమైనది. పురుషులకు, స్త్రీలకు, బాలబాలికలకు కూడా సంక్రాంతి యెన్నో మధురోహలను తెచ్చిపెడుతుంది. విజ్ఞులైన మన పూర్వీకులు సంక్రాంతిపండుగనాడు నిర్వర్తించవలసిన కార్య కలాపాలెన్నింటినో శాస్త్ర వచనాల్లో పలికారు.

భోగి, సంక్రాంతి, కనుము అనే పేర్లతో ఈ పండుగలు హేమంతరుతు అంతంలో పుష్యమాసంలో వస్తాయి. చలి యెక్కువగా వున్న రోజులలో ప్రాతఃకాలాన లేచి సర్వులూ భోగిమంటల పేర చలిమంటలు వేసుకుంటారు. దీనివల్ల చలి తగ్గటమే కాకుండా అత్యంత ప్రాచీనమైన భారతీయ సంస్కృతిలోని అగ్న్యారాధన ప్రాతః స్మరణం చేసినట్లవుతుంది.

నువ్వులు, నూనె మొదలైన సుగంధ ద్రవ్యాలతో అభ్యంగన స్నానం భోగినాడు గృహస్థు నిర్వహించవలసిన రెండవ కార్యక్రమం. దీనివల్ల ఉష్ణశక్తి, వీర్యవృద్ధి పెరిగి శరీరానికి జవసత్వాలు లభిస్తాయి. ఈ సందర్భంగా పితృదేవతలకు తర్పణాలు వదలటంవల్ల ఈ ఉత్తరాయణ పుణ్యకాలంలో వారికి సద్గతులు కలుగుతాయని శాస్త్రవచనం.

సంక్రాంతినెలలో బాలికలు, యువతులు, ప్రాతఃకాలానే లేచి బారులుతీర్చి గృహ ప్రాంగణాలను చక్కగా అలికి ముగ్గులు పెట్టడం ఒక మధురదృశ్యంగా కనిపిస్తుంది. ఈ ముగ్గుల తయారీవల్ల స్త్రీలలో చక్కని కళానైపుణ్యం, దేహపరిశ్రమ వ్యక్తమవుతాయి ప్రతిరోజూ ఆ కార్యక్రమం స్త్రీలకు పటిష్ఠమైన వ్యాయామంగా రూపొందుతుందనటం నిస్సందేహం (ముగ్గులలో ఉపయోగించే ఘాటైన సున్నం మొదలైన ద్రవ్యాలవల్ల ఇంటి పరిసరాల్లో వుండే దుష్టక్రిములు నశిస్తాయి.

భోగి, సంక్రాంతి దినాలలో తరుణులు యిళ్ళలో బొమ్మల కొలువులు పెడతారు. ఎందరో ముత్తయిదువలను పేరంటాండ్రుగా



ఆహ్వానిస్తారు. వారి రాకపోకలతో యిల్లంతా సందడిగా వుంటుంది. ఈ పేరంటాళ్ళు పడతులలో పరస్పరావగాహన, సహకారం విస్తారంగా పెంచే వేదికలు. ఆ సమయంలో పురుష పుంగవులంతా కోడిపందాలు, గొఱ్ఱె పొట్టేళ్ళ పందాలు, కబాడీ, చెడుగుడువంటి క్రీడలలోనూ, నృత్య నాటకాల వంటి వినోదాలలోను ప్రొద్దు పుచ్చుతారు. ఈ క్రీడా వినోదాలు కూడా పరస్పరైక్యతానందాలను పెంచే సన్నివేశాలేనని చెప్పాలి.

సంక్రాంతి మరుసటి రోజును కనుము అంటారు. దీనినే పశువుల పండగ అంటారు. ఈ రోజు కృషీవలులు తమ సస్యవిజయానికాధారభూతమైన పశువులను అలంకరించి, పూజిస్తారు. అనాదిగా ఆధ్యాత్మికవైశిష్ట్యం గల మన భారత దేశంలో గోపూజలు తరతరాల శుభప్రదమైనఅంశాలు. "గోవుమాలచ్మికి కోటి దండాలు" అంటూ జానపదులు గోమాతను నిరంతరం అర్చిస్తూ, ఆ కామధేను ఫలాలను పొందుతుంటారు. కనుము పండుగ ఆ పశు పూజనానికి తారస్థాయి వేడుక అని చెప్పాలి. ఈ పశు పూజలు కృషి ప్రధానమైన అన్ని రాష్ట్రాలలోనూ జరుగుతాయి.

ఆనందంగా పండుగ జరుపుకున్నప్పుడు అతడు మనీషియై, స్వీయ సంస్కృతుడవటమే కాకుండ సమాజంలోని దరిద్ర నారాయణులందరికీ పెన్నిధి కాగలడనడంలో సందేహం లేదు. అట్టి స్థితిగతులు మన భారతీయ సంస్కృతీదర్పణాలైన పర్వదిన వేడుకల వాడుకల్లోనే సాధ్యం అవుతాయి.

—సుచంద్ర

---

కాదు. మీరు ఇచ్చిన ఆ ఎత్తుతో నేను సులభంగా గెల్చి ఉండొచ్చు. నేను ఓడిపోతే అది నా మీద సైకలాజికల్‌గా దెబ్బ తీస్తుందేమో అనే మా కోచ్‌ల భయంలో కొంత నిజం ఉంది. కానీ మనిషిని నీడలా వెంటాడే అంతరాత్మ ప్రతిక్షణం ఘోషిస్తుంది. "నువ్వు తప్పు చేసావు" అని. ఇది ఓటమికంటె ఎక్కువ బాధ కల్గిస్తుంది. స్పందన వేసిన ఎత్తుచూసి నేనే దిగ్భ్రాంతి చెందాను. అంత అద్భుతమైనది. మీరు చెప్పకపోతే ఖచ్చితంగా ఓడిపోయిఉండేదాన్ని. రాత్రంతా ఆలోచించాను. నేను ఒక వేళ గెల్చినా, అది నా స్వశక్తితో కాదని ఖచ్చితంగా తెలుసు నా మనస్సుకి. అది ఓటమిక్రిందే లెక్క. అంటే నేను గెల్చినా ఓడినా అది సైకలాజికల్‌గా నాకు ఒక్కటే. అటువంటప్పుడు స్పందనకే ఆ గెలుపులోని ఆనందాన్ని ఇవ్వవచ్చుగదా అన్పించింది" స్వచ్ఛమైన ఇంగ్లీషులో చెపుతోంది హస్కినోవా. ఆమె మాటలాడుతుంటే ఎయిర్ కండిషనర్ చేసే సన్నని శబ్దం ప్రస్ఫుటంగా వినిపించసాగింది.

తల దించుకొని ఉన్న పాణి వైపు ఓసారి చూసి మళ్ళీ చెప్పసాగింది.

"పాణీ! ప్రతి వ్యక్తి ఎప్పుడూ గెలుపునే కోరుకుంటాడు. స్పందన నిన్ను ప్రేమతో గెలవడం కోసం ఈ ఆటలో ఓడిపోవడానికి సిద్ధపడింది. నేను గెల్చి ఉంటే, నువ్వు చేసిన ఈ పని స్పందనలో అనుక్షణం ముల్లులా గుచ్చుకుంటూనే ఉంటుంది. స్పందన డబ్బుకోసం ఒప్పుకుందంటే పొరపాటు. కేవలం నీమీదున్న అభిమానం కొద్దీ ఒప్పుకుంది. నేను ఇంతలా ఎలా చెపుతున్నానని నువ్వనుకోవచ్చు. ఆరేళ్ళక్రితం నాకూ ఇదే అనుభవం ఎదురయ్యింది. కాకపోతే నీ స్థానంలో అప్పుడు నా భర్త వున్నాడు. అతడిప్పుడు ఇటలీలో వున్నాడు. ఎందుకంటే నేను వెంటనే విడాకులు ఇచ్చేశాను"

పశ్చాత్తాప హృదయంతో కృంగిపోయి వున్నాడు పాణి.

"స్పందనకి ఇపుడు ఎటువంటి అనుమానం వుండదు. నీ మీదున్న అభిమానం రెట్టింపవుతుంది. దయచేసి ఇంకెప్పుడూ ఆ అభిమానానికి విలువ కట్టాలని ప్రయత్నించొద్దు. విష్ యు హాపీ మారీడ్ లైఫ్!"

చక్రపాణి కారిడార్ చివరకు వచ్చి వెనక్కి తిరిగి చూసాడు. రూమ్ ముందు విల్గాని విశాలమైన నీలికళ్ళతో వీడ్కోలు పలుకుతోంది హస్కినోవా.